# శివనామ స్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 19 ఫిబ్రవరి 2023 పేజీలు : 04



మొదటి రోడ్డు శివాలయంలో ప్రత్యేక అలంకరణలో స్వామివారు



అనంత చంద్రారెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఆలయ అర్చకులు

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని నగరంలోని శివాలయాలు శివనామ స్మరణతో మారుమ్రోగుతున్నాయి. శనివారం ఉదయం నుంచే శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చి మహాశివుడిని దర్శించుకుంటున్నారు. నగరంలోని శివాలయాలు ప్రత్యేక అలంకరణలతో తీర్చి దిద్దారు. పలు దేవాలయాలలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివపార్వతుల కళ్యాణోత్సవాలను నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబబ ందులు తలెత్తకుండా ఆలయ క మిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు తీర్థప్రసాదాలను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. కాగా నగరంలోని మొదటి రోడ్డు శివాలయంలో వైసీపీ సీనియర్‌నేత అనంత చంద్రారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత చంద్రారెడ్డి దంపతులు ఆలయ అర్చకులు సత్కరించి తీర్థప్రసాదాలను అందించారు. అన్ని దేవాలయాల వద్ద పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు.

# లేపాక్షి శిల్పకళ అద్భుతం

- హైకోర్టు జడ్జి భట్టుదేవానందం





హైకోర్టు జడ్జికి స్వాగతం పలుకుతున్న జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్‌సింగ్, ఆలయ చరిత్ర తెలుసుకుంటున్న జిల్లా జడ్జి

**లేపాక్షి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయాన్ని శనివారం హైకోర్టు జడ్జి భట్టుదేవానందం సతీసమేతంగా సందర్శించారు. వీరికి జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్‌సింగ్, ఇన్‌చార్జ్ సబ్‌కలెక్టర్ తిప్పేనాయక్ పుష్పగుచ్చాలు అందచేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ఇఒ నరసింహమూర్తి, ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాసులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో ఏడుశిరస్సుల నాగేంద్రుడు, అర్ధాంతరంగా ఆగిపోయిన కళ్యాణమండపం, సీతమ్మపాదం, నాట్యమండపం, తదితర విశిష్టతలను ఆలయ అర్చకులను అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అదేవిధంగా మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ లీగల్ లా కార్యదర్శి జి.సత్యప్రభాకర్ (లీగల్ అఫైర్స్ అండ్ జస్టిస్) లేపాక్షి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ఆలయ అతిథి మర్యాదలతో వారిని సత్కరించారు. వీరి వెంట జిల్లా జడ్జి శ్రీనివాసులు, న్యాయమూర్తులు శైలజ, వందన, రాజ్యలక్ష్మి, శ్రీధర్, డిఎస్‌పి యశ్వంత్, రూరల్ సిఐ వేణుగోపాల్, ఎస్‌ఐలు మునీర్‌అహ మ్మద్, శ్రీనివాసులు, తహశీల్దార్ బాబు, డిప్యూటి తహశీల్దార్ కుమార్‌రెడ్డి, విఆర్‌ఒ రమేష్, రెవెన్యూ, పోలీసు సిబ్బంది, తదితరులు వున్నారు.

# ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా తమ హాల్ టికెట్ వెంట తీసుకురావాలి

- ఆధార్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తదితరాలలో ఏదో ఒకటి ఒరిజినల్ గుర్తింపు కార్డు తెచ్చుకోవాలి - జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

**అనంతపురం క్రైం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

నోడల్ అధికారులు, పోలీసు అధికారులతో తన ఛాంబర్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించిన జిల్లాఎ స్పీ పక్కీరప్ప కాగినెల్లి ఎపిఎస్‌ఎల్‌ఆర్‌బి వారి నియమ నిబంధనలపై దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో 19న జరగనున్న ఎస్సై ఉద్యోగాల ప్రిలిమినరీ రాత పరీక్షల నిర్వహణ ప్రక్రియ యావత్తు సజావుగా కొనసాగేలా సమిష్టిగా చర్యలు తీసుకుందామన్నారు. అనంతపురం, పరిసర ప్రాంతాలలో మొత్తం 20 పరీక్ష కేంద్రాలు, పరీక్షలకు హాజరు కానున్న ఉమ్మడి అనంతపురం జిల్లాలకు చెందిన 13,423 మంది అభ్యర్థులు, అన్ని పరీక్షా కేంద్రాల వద్ద, కేంద్రాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఎస్సై ఉద్యోగాల ప్రిలిమినరీ రాత పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. పరీక్షల సమయంకంటే ముందు గంట నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలి, ఒక నిమిషం ఆలస్యంగా వచ్చినా నో ఎంట్రీ అన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ వెంట తీసుకురావాలి, దీతోపాటు ఒరిజినల్ ఆధార్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, తదితర గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి ఒరిజినల్ తీసుకురావాలని తెలిపారు. సెల్‌ఫోన్, వాచ్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించకండి, మాల్ ప్రాక్టీస్, కాపియింగ్ తదితర అక్రమాలకు తావు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఎగ్జామ్స్ సెంటర్ల వద్ద డిఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు ద్వారా పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జెఎన్‌టియు ప్రిన్సిపాల్ సుజాత, అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, ఎ.హనుమంతు, డిఎస్పీలు జి.ప్రసాదరెడ్డి, ఎస్.మహబూబ్‌బాషా, సిఎం గంగయ్య, శ్రీనివాసులు (ఏఆర్) తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా మహాశివరాత్రి జాగరణ మహోత్సవం

- టిటిడి కళ్యాణ మండపంలో కిక్కిరిసిన భక్తులు - ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు





సహస్ర లింగార్చన చేస్తున్న పురోహితులు, ఆధ్యాత్మిక శ్లోకాలు, పాటలతో మైమరపిస్తున్న కళాకారులు





భరత నాట్యం చేస్తున్న చిన్నారులు, కార్యక్రమానికి హాజరైన భక్తులు

**అనంతపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త బ్యూరో**

స్థానిక రామచంద్ర నగర్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో శనివారం రాత్రి జరిగిన మహాశివరాత్రి జాగరణ మహోత్సవం భక్తులను ఆకట్టుకుంది. భక్తులను మైమరిపించే విధంగా పురోహితుల అర్చనలు, కళాకారుల పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతము జరిగాయి. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామల నుంచి కూడా భక్తులు ముఖ్యంగా మహిళలు ఎక్కువ సఖ్యలో హాజరు కావడం విశేషం. తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూధర్మ ప్రచార పరిషత్ సంయుక్తంగా నిర్వహించిన మహాశివరాత్రి జాగరణ మహోత్సవం శనివారం సాయంత్రం 5 గంటల నుంచి ఆదివారం తెల్లవారు జాము వరకు కొనసాగింది. హిందూధర్మ ప్రచార పరిషత్, టిడిపి తరుపున పాదుక వేణు తదితర ముఖ్యులు మహా శివరాత్రి జాగరణ మహోత్సవాన్ని చక్కగా నిర్వహించి భక్తుల ప్రశంసను పొందారు. ఈ మహోత్సవంలో సహస్ర లింగార్చన లక్ష బిల్వ అర్చన, సహస్ర జోతిర్లింగన తదితర పూజా కార్యక్రమాలను పురోహితులు నిర్వహించారు. తిరుమలకు చెందిన పురోహితులు ప్రత్యేక అర్చన, అభిషేక కార్యక్రమాలను నిర్వహించడం విశేషం. మహిళా కళాకారులు పాడిన ఆధ్యాత్మిక పాటలు, శ్లోకాలతో భక్తులు భక్తి పర్వశంతో ఊగిపోయారు. టీచర్ లక్ష్మినారాయణ ఫ్లూటు వాయిద్యం కూడా ఆకట్టుకుంది. కార్యక్రమం చివరిలో నిర్వహకులు శివలింగాలను కూడా బహుకరించారు. ఆధ్యాత్మిక అంశాలపై భక్తులను ప్రశ్నలడిగి ప్రశ్నలు సరిగా చెప్పిన వారికి బహుమతులను సైతం నిర్వహకులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ ముఖ్యులు పాదుక వేణు మాట్లాడుతూ.. పిల్లల్లో ఆద్యాత్మిక భావనలను పెంపొందించేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు.

ఆద్యాత్మిక భావనలను పెంపొందించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ కలిసి మహా శివరాత్రి జాగరణ మహోత్సవాన్ని పెద్ద ఎత్తున చేపట్టామన్నారు. ఇలాంటి మహోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. జాగరణ మహోత్సవానికి హాజరయ్యే భక్తులకు అల్పాహారం కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.

# అమ్మతొలిదైవం ఆధ్వర్యంలో సాంస్కృతిక నృత్య ప్రదర్శన



**ఉరవకొండ ఫిబవరి 18 ప్రభాతవార్త**

అమ్మతొలిదైవం సాంస్కృతిక సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో,సంస్థ వ్యవస్థాపకులు పాటిల్ రాజశేఖర్ నేతృత్వంలో శనివారం రాత్రి ఉరవకొండ పట్టణంలోని శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయప్రాంగనంలోగల శ్రీ సాక్షీ గణపతి ఆలయం ముందు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు కన్నుల పండువగా తమ నృత్యాన్ని ప్రదర్శించారు.

నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

# ఘనంగా శివరాత్రి పర్వదిన వేడుకలు

- సాయీశ్వర లింగానికి రుద్రాభిషేకం
- భక్తులతో కిటకిటలాడిన ప్రశాంతి నిలయం

**పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రశాంతినిలయంలోని సాయికుల్వంత్ సభామండపాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. ఈ వేడుకలు ఉదయం 08:00 గంటలకు వేదపఠనంతో ప్రారంభం కాగా, 08:30 గంటలకు ప్రశాంతి నిలయంకు చెందిన భజన బృందం శివస్తోత్రాన్ని ఆలపించారు. అనంతరం 09:15 గంటలకు యూట్యూబ్ క్రియేటర్ అవార్డ్ ఆఫ్ ప్రశాంతి మందిర్ లైవ్ ఛానల్ అనే ఎవిని ప్రదర్శించారు. తిరిగి సాయంత్రం 04:00 గంటలకు సాయికుల్వంత్ సభామందిరంలో సాయీశ్వర లింగానికి మహారుద్రాభిషేకం నిర్వహించిన తీరు భక్తులను అమితంగా ఆకట్టుకుంది. అనంతరం సత్యసాయి పూర్వ దివ్యోపన్యాసాన్ని తెరలపై ప్రదర్శించారు. సత్యసాయి విద్యార్థులు నిర్వహించిన సంగీత కచేరీ శ్రోతలను మంత్రముగ్ధుల్ని చేసింది. దేశవిదేశీ భక్తులతో ప్రశాంతి నిలయం కిటకిటలాడుతూ, సాయిశివ నామస్మరణలతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా సాయి భక్తులు సాయికుల్వంత్ సభా మండపంలో శనివారం సాయంత్రం 06:00 గంటల నుండి ఆదివారం ఉదయం 06:00 గంటల వరకు అఖండ భజనను ప్రారంభించారు.

**జాగరణకు ముస్తాబైన శివాలయాలు :**

శివరాత్రి పర్వదినం సందర్భంగా పట్టణంలోని పలు శివాలయాలు ప్రత్యేక అలంకరణలతో ముస్తాబు అయ్యాయి. శనివారం పట్టణంలోని శివాలయాల్లో రాత్రికి జరిగే శివరుద్రాభిషేకానికి ముస్తాబు చేశారు. ప్రశాంతి గ్రామ్ వద్ద నిర్మించిన శివలింగాకృతి ఆలయంలో బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో రాత్రికి ప్రత్యేకపూజలు జరగనున్నాయి. అదే విధంగా పట్టణంలోని శివాలయాలు, భక్తులతో కిటకిటలాడాయి.











ప్రశాంతి నిలయంలో జరిగిన శివరాత్రి పర్వదిన వేడుకల దృశ్యమాలిక

02ATP27_02ATP27.qxd 18-02-2023 PM 10:49 Page 1



# 23న సండూరుకు కేంద్ర మంత్రి అమిత్‌షా రాక

### - జిల్లా మంత్రి బి.శ్రీరాములు



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న జిల్లా మంత్రి శ్రీరాములు

**బళ్లారి, ఫిబ్రవరి18, ప్రభాతవార్త ;** ఈనెల 23న సండూరుకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రానున్నట్లు, సండూరులో జరిగే వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటున్నట్లు రాష్ట్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి బి.శ్రీరాములు తెలిపారు. బళ్లారిలో శనివారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన సండూరులో జరిగే బహిరంగసభతో పాటు నాలుగు జిల్లాల కోర్ కమిటీ సభలో పాల్గొంటారని, సార్వజనిక బహిరంగ సభలో సుమారు లక్ష మందికిపైగా జనం పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు.

**– అన్నివర్గాల సంక్షేమానికి బడ్జెట్‌లో పెద్దపీట :** ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై జనపర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని, ఎన్నికల దృష్టితో కాకుండా ఆర్థిక దృష్టి కోణంతో ప్రజా సంక్షేమ శ్రేయస్సు కోరి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని, సార్వజనికుల నుంచి కూడా బడ్జెట్ పట్ల హర్ష వ్యక్తమయ్యిందని మంత్రి శ్రీరాములు పేర్కొన్నారు. జనపర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సీఎం బసవరాజబొమ్మైకు తాను అభినందనలు తెలుపుతున్నట్లు తెలిపిన మంత్రి బడ్జెట్‌ను సహించలేని విపక్ష నాయకులు సిద్ధరామయ్య, డి.కె.శివకుమార్‌లు చెవిలో పూలు పెట్టుకుని ప్రత్యేకంగా ప్రెస్‌మీట్‌లలో బడ్జెట్‌పై లేనిపోని కామెంట్లు చేశారన్నారు. శాసనసభలో క్రమపద్ధతి పాటించకుండా అగౌరవం తీసుకొచ్చే కార్యం కాంగ్రెస్ చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు ప్రచారానికి డ్రామా చేయడం ప్రారంభించారని, అదొక డ్రామా కంపెనీ అని ఎద్దేవా చేశారు. బడ్జెట్ ప్రజలకు చేరకుండా చేయాలన్నది కాంగ్రెస్ ఉద్దేశ్యమని, వారికి ముమ్ముందు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని శ్రీరాములు కాంగ్రెస్‌ను దుయ్యబట్టారు.

## ఘనంగా బ్రహ్మరథోత్సవం

**శెట్టూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** :మండలంలోని ఎర్రబోరెపల్లి గ్రామంలో కొండపై వెలిసినటువంటి మరిస్వామి తాత ఆరాధనలో భాగంగా ప్రతి సంవత్సరం మహాశివరాత్రి రోజు బ్రహ్మరథోత్సవం భారీగా చేరుకున్నటువంటి భక్తాదు నడుమ ఘనంగా రథోత్సవాన్ని ఎంతో ఆనందంతో భక్తాదులు ముందుకు లాగారు. ఈ ప్రాంతంలో ఈ దేవున్ని కోరిన కోరికెలు తీర్చే దైవ సంభూతునిగా భావిస్తారు. భక్తాదులు మహాశివరాత్రి రోజున కొండపైకి చేరుకుని రాత్రంతా భక్తి శ్రద్దలతో జాగరణ జరుపుకోవడం ఇక్కడ ప్రజలకు ఆనవాయితీ. ఈ ఆరాధనలు ఎటువటి ఇబ్బంది క లగకుండా తగు జాగ్రత్తలను పంచాయితీ వారు నిర్వహించారు. ఇలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌వారు గట్టి బంధోబస్తు నిర్వహించారు.




## మామిడి చెట్లకు నిప్పు




**కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** : మండల పరిధిలోని మల్లాపురం గ్రామానికి చెందిన వెంకటేషులుకు చెందిన వ్యవసాయ తోటలో ఉన్న మామిడి చెట్లకు మధ్యాహ్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో తోటలోని మామిడిచెట్లు పూర్తిగాకాలిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి మంటలు అదుపు చేశారు. ప్రభుత్వం తనకు నష్ట పరిహారం చెల్లించాలని కోరుతున్నాడు.

## మహా శివరాత్రి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు



**శెట్టూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** : మండల వ్యాప్తంగా ఉన్నటువంటి శివాలయాలు ఘనంగా మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపి విగ్రహాలను ప్రత్యేక పుష్పాలతో అలంకరించి ఘనంగా శివరాత్రిని జరుపుకున్నారు. పంటలు భాగా పండాలని వర్షాలు సకాలంలో కురవాలని స్వామివారికి అభిషేకాలు జరిపి కోరుకున్నారు.

## శ్రీ రామేశ్వర స్వామి దేవస్థానంలో శివపార్వతుల కళ్యాణోత్సవం



శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** : మండలకేంద్రంలో శ్రీ రామేశ్వర స్వామి దేవస్థానం లో శనివారం రోజు శివపార్వతుల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారని దేవాదాయ శాఖ అధికారి ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ రామేశ్వరస్వామి దేవస్థానానికి ఉదయం 5 గంటల నుంచి పున్యవచన కార్యక్రమాలు, 7 గంటల నుంచి 9 గంటల వరకు పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, బిల్వ అర్చన,నైవేద్యం, అధికసంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు మకరత లింగంను స్వామివారిని దర్శించి వచ్చిన భక్తాదులకు తీర్థప్రసాదాలు అందించి అన్నప్రసాద వితరణ గావించారు. సాయంత్రం 4 గంటల నుంచి శివపార్వతులను పుర వీధుల గుండా ఊరేగింపు చేశారు. వచ్చిన భక్తాదులకు రాత్రి 10 గంటలకు భజన పోటీలు ఏర్పాటు చేస్తామని, ఆలయ అర్చకులు తిప్పేస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు మృతి

**బెలుగుప్ప, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** : మండల పరిధి లో గుండ్లపల్లి గ్రామంలో కళ్యాణదుర్గం నుంచి వస్తున్న స్కార్పియో వాహనం బళ్లారికి వెళ్తుండగా వేపరాల గ్రామానికి చెందిన మనోజ్ (19) ద్విచక్ర వాహనంతో గాలిమారెమ్మ గుడి దగ్గర ద్విచక్ర వాహనాన్ని నిలబెట్టుకోవడంతో స్కార్పియో వెనుక నుంచి ఢీ కొనడంతో మనోజ్ చెందాడు. ఆ గ్రామానికి చెందిన ప్రజలు 108కు ఫోన్‌చేయగా కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు అతన్ని పరిశీలించి మృతి చెందాడని తెలిపారు. ఎస్సై రామకృష్ణయ్య కేసు నమోదు చేసి పోస్టు మార్టం చేసి బాడీని అప్పగిస్తామని తెలిపారు. మనోజ్ కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.



# మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలకు పోటెత్తిన భక్తులు



**బొమ్మనహాళ్, ఫిబ్రవరి 18 ప్రభాత వార్త** : మండల పరిధిలోని బొమ్మనహాళ్, ఉద్దేహాళ్, నేమకల్లు, ఉంతకల్లు, శ్రీధరఘట్ట, గోవిందవాడ, బొల్లనగుడ్డం, దర్గాహొన్నూరు, కొనగనహళ్లి, సింగేపల్లి, గోనేహాళ్, గ్రామాలలో వెలిసిన శివాలయాలలో మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి ఆలయాలకు భక్తులు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి కృపకు పాత్రులు అయినట్లు ఆలయ పెద్దలు తెలిపారు. శనివారం రాత్రి జాగరణ సందర్భంగా ఆలయాలలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఆలయాలకు రంగురంగుల విద్యుత్ బల్బులతో అందంగా అలంకరించి శివరాత్రి జాగరణలో భాగంగా స్వామివారికి భక్తులు దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఆలయాల వద్ద భక్తుల కోసం ఉచిత ప్రసాదాలు ఏర్పాటు చేశామని వారు తెలిపారు. స్వామి కృపకు భక్తులు పాత్రులు కావాలని ఆలయ పెద్దలు కోరారు.

## హర హర మహాదేవ శంభోశంకర

### -ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



ప్రత్యేక అలంకరణలో పాపనాశేశ్వరస్వామి



ప్రత్యేక అలంకరణలో దుర్గాదేవి



ప్రత్యేక అలంకరణలో వీరభద్రస్వామి

**లేపాక్షి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా లేపాక్షితో పాటు మండల వ్యాప్తంగా వెలసిన శిలాలయాలు శనివారం హర హర మహాదేవ శంభోశంకర శివనామస్మరణతో మారుమ్రోగాయి. లేపాక్షి వీరభద్రస్వామి ఆలయం శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరభద్రస్వామి, దుర్గా, పాపనాశేశ్వరస్వామి, వీరభద్రస్వాములను ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా మండలంలోని కొండూరు, కల్లూరు, బిసలమానేపల్లి, కోడిపల్లి, తదితర గ్రామాల్లో వెలసిన శివాలయాల్లో మహాశివరాత్రి పండుగ సందర ్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రికి అనేక మంది శివభక్తులు ఉపవాసం వుండడం విశేషం.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం



ప్రత్యేక అలంకరణలో శివపార్వతులు



కళ్యాణానికి హాజరైన భక్తులు

**లేపాక్షి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా శనివారం మధ్యాహ్న ం శివపార్వతుల కళ్యాణం ఆగమామికులు సునీల్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతీ పరమేశ్వరులను ప్రత్యేకంగా అలంకరించి విశేషంగా పూజలు నిర్వహించారు. కార్య క్రమానికి ముందుగా అభిషేకాలు, అర్చనలు, దీపోత్సవం, రుద్రహోమం, తదితర పూజా కార్య క్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం నాగలింగేశ్వరస్వామి పాలాభిషేకం, వృషభ వాహనోత్సవం సాయంత్రం నాలుగు యమపూజలు నిర్వహించారు.

## అన్నీ తామై అంత్యక్రియలు



మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం తీసుకెళుతున్న ఖిద్మత్ ఎ ఖల్క్ ట్రస్ట్ సభ్యులు

**పుట్టపర్తిరూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త** : పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని వెంగళమ్మచెరువు గ్రామంలో వడ్డె చంద్రాయుడు(70) అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామస్తులు అతని అంత్యక్రియల కొరకు ఖిద్మత్ ఎ ఖల్క్ ఛారిటబుల్ ట్రస్ట్ సంప్రదించారు. దీంతో వెంటనే స్పందించిన ట్రస్ట్ సభ్యులు షామీర్, చాంద్, షాకీర్, సాయి, మాతాంగి, సమీవుల్లాలు అన్ని తామే అయి అమృతవాటర్ మారుతి వైకుంఠ రథం సహకారంతో స్మశానం తీసుకెళ్లి స్వయంగా గుంత తీసి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ సేవలు అన్నీ పూర్తీ ఉచితంగా అందిస్తున్నామని, అవసరమైన వారు 9603651517 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## బావిలో పడి చిన్నారి మృతి



బావిలో పడి మృతి చెందిన చిన్నారి పరమేష్

**పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త** : అభంశుభం ఎరుగని రెండేళ్ళ బాలుడు ఆడుకుంటూ వెళ్ళి బావిలో పడి మృతి చెందిన సంఘటన పుట్టపర్తి పట్టణంలోని ఎనుములపల్లిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం ఎనుములపల్లికి చెందిన మహేష్, సాయిలీల దంపతుల కుమారుడు పరమేష్ (2) ఒక్కగానొక్క కుమారుడు. ఇంటి ముందరే పాడుబడిన బావి వద్దకు ఆడుకుంటూ వెళ్ళి బావిలో పడ్డాడు. తల్లి దండ్రులు చూసే సమయానికి పిల్లాడు విగతజీవిగా మారాడు. ఒక్కగానొక్క కుమారుడిని అల్లారుముద్దుగా పెంచుకుంటున్న తల్లిదండ్రులకు విషాదం మిగిలింది. తల్లిదండ్రులు, బంధువలు ఆర్తనాదాలతో హృదయ విదాయకర పరిస్థితి నెలకొంది. ఆ తల్లిదండ్రులను ఓదార్చడం ఎవరితరం కాలేదు.

## ఘనంగా షెబ్ ఏ మెరాజ్ వేడుకలు

**గుత్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** :

గుత్తి, గుత్తిఆర్ఎస్‌లో శనివారం రాత్రి ముస్లింల పవిత్రదినమైన షెబ్ ఏ మెరాజ్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మహమ్మద్‌ప్రవక్త ఈ నాటి దినం గగనయాత్ర చేసి అల్లా సన్నిధిలో స్వర్గ, నరకాలు, పాపపుణ్యాలు, ప్రజల జీవన వైవిద్యాల గురించి చర్చించినట్లు మహమ్మదీయుల ప్రగాఢవిశ్వాసం. ఆయనను స్మరిస్తూ పట్టణంలోని 16 మసీదులతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు గావించారు. తెల్లవారుజాము వరకు ప్రత్యేక నమాజ్ చేశారు. ఆయా మసీదుల్లో మత పెద్దలు బయాన్ వినిపించారు.

# పెన్షనర్లు తమ ఈకేవైసీను త్వరగా పూర్తీ చేసుకోవాలి

### -ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.క్రిష్టప్ప

**ఉరవకొండ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** ఉరవకొండ సబ్ ట్రెజరీ (ఎస్టీఓ) కార్యాలయం నుండి పెన్షన్ పొందుతున్న పెన్షనర్లు తమ ఈకేవైసీను త్వరగా పూర్తీ చేసుకోవాలని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.క్రిష్టప్ప శనివారం ఒక ప్రకటనలో సూచించారు. సీఎఫ్ఎంఎస్ నంబర్‌తో మొబైల్ నంబర్ లింక్ కాకున్నా, మొబైల్ నంబర్ తప్పుగా ఉన్నా ఎస్టీఓ ఆఫీస్‌లో సరిచేసుకోవాలన్నారు. ఆధార్ నంబర్‌తో మొబైల్ నంబర్ లింక్ కాకపోతే పోస్టాఫీస్‌లో చేయించుకోవాలన్నారు. ఈ ప్రక్రియ పూర్తీ అయిన తరువాతనే ఈకేవైసీ చేసుకోవడానికి వీలుంటుందన్నారు. ఈకేవైసీ పెన్షనర్ల భవనం, ఎస్టీఓ కార్యాలయంలో ఉచితంగా చేయబడుతుందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

## అర్ధనారీశ్వరిదేవిగా దర్శనమిచ్చిన దుర్గాభవాని అమ్మవారు

### -మహాశివరాత్రి సందర్భంగా దుర్గామల్లేశ్వరస్వామికి అభిషేకాలు



**ఉరవకొండ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** : పట్టణంలోని శ్రీ దుర్గా భవాని ఆలయంలో అమ్మవారు అర్ధనారీశ్వరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. స్వస్తిశ్రీ శుభకృత్‌నామ సంవత్సరం మాఘమాస త్రయోదశి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ప్రాతఃకాలం నుండే అమ్మవారికి విశేష పూజలు, అర్చనలు కొనసాగాయి. రాత్రి శ్రీ దుర్గా మల్లేశ్వరివారికి పంచామృతాభిషేకా లు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఉదయం మోదలు రాత్రంత భక్తుల రద్దీ కనిపించగా ఆలయ కమిటీ వడపప్పు, పానకాలు పంచి పెట్టింది.

## కర్నాటక మద్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న సిఐ

**గోరంట్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** : మండలం లోని గుంతపలి వద్ద నిషా గార్మెంట్స్ వద్ద మోటర్‌సైకిల్‌లో అక్రమంగా మద్యం తరలిస్తున్న బాలకృష్ణనాయక్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 96 కర్నాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు. అక్రమంగా కర్నాటక మద్యం రవాణ చేస్తున్నాడన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి మద్యం తరలిస్తున్న బాలకృష్ణనాయక్‌ను అదుపులోకి తీసుకుని అతని వద్ద వున్న మోటర్‌సైకిల్‌ను పరిశీలించగా నెంబర్‌ప్లేట్‌పై ప్రెస్ అని వ్రాసి వుందని ప్రెస్ అని స్టిక్కర్ వేసుకుని మద్యం తరలిస్తుండగా మోటర్‌సైకిల్‌తో పాటు మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసి పెనుకొండ కోర్టుకు హాజరుపరిచినట్లు సిఐ తెలిపారు. పాత్రికేయులు తప్పా ఎవరైనా తమ వాహనాలకు ప్రెస్ అని వ్రాసుకుని చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## గుత్తి ఫోర్టు స్టేషన్‌కు తొలిసారిగా వచ్చిన రైలు

### -స్వాగతం పలికిన ప్రజలు




రైలుకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** : పట్టణ శివారు ప్రాంతంలో కర్నూల్‌రోడ్డులో నూతన నంగా ప్రారంభమైన గుత్తిఫోర్టు రైల్వేస్టే షన్‌లో శనివారం తొలిసారిగా ఒక రైలు ఆగింది. ధర్మవరం నుండి విజయవాడ వెళ్ల ఈ రైలును ఈ స్టేషన్ మీదుగా మలి ంచారు. ఈ నేపథ్యంలో స్థానిక రైల్వేస్టేషన్‌లో గుత్తికోట సంరక్షణ సమితి కన్వీనర్ విజయభాస్కర్‌చౌదరి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికి రైలు సిబ్బందిని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. నూతన స్టేషన్ ఏర్పాటు కావడం పట్ల ప్రయాణీకులకు సౌకర్యంగా వుంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, దేవేంద్రరాయల్, శేఖర్, వెంకటేశ్వర్‌రెడ్డి, బలిజసంఘం నాయకులు విజయ్, ఆంజనేయులు, నాగార్జున, కృష్ణ, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్టాండ్ ప్రైవేటీకరణ విరమించాలి



విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** : జిల్లాలోని గుత్తి, తాడిపత్రి ఆర్టీసి బస్టాండ్‌లను ప్రైవేటీకరణ పేరుతో 33 సంవత్సరాల పాటు లీజుకు ఇవ్వాలన్న ప్రతిపాదనను తక్షణం విరమించుకోవాలని రాయలసీమ విమోచన సమితి అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక బస్టాండ్ వద్ద ఆందోళన నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గుత్తిడిపోను షాటిలైట్‌ను కుదించిన యాజమాన్యం నెలకు 9 లక్షల అద్దెల రూపంలో ఆదాయం వస్తున్న బస్టాండ్‌ను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం ఎంతవరకు సమంజసమన్నారు. యాజమాన్యమే బస్టాండ్‌ను అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జ్ఞానేశ్వర్, హరిప్రసాద్, కేదార్‌నాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



ఆలయంలో భక్తుల రద్దీ

**గుత్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** : గుత్తి, గుత్తిఆర్ఎస్, గ్రామీణ ప్రాంతాల్లో శనివారం మహాశివరాత్రి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భం గా ప్రాచీన నగరేశ్వరాలయం, శ్రీకాశీవిశ్వేశ్వరాలయం, గౌతమేశ్వరాలయంతో పాటు పలు శివాలయాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వేకువజాము నుండే స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆయా ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు గావించారు.

# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు





బసవేశ్వరస్వామికి పూజలు చేసిన దృశ్యం, స్వామివారిని ఊరేగిస్తున్న దృశ్యం

**యల్లనూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కోటవీధి శివాలయం, పాతపేట బసవేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని శివనామస్మరణతో మారుమోగాయి. ఆయా శివాలయాల్లో ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్య క్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అలాగే సాయంత్రం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను పల్లకిపై ప్రత్యేకంగా అలంకరించి మేళతాళాల నడుమ మెయిన్‌రోడ్డు, కోటవీధిలో ఊరేగింపు నిర్వహించారు.

## రెండు ఆటోలు ఢీ

### -ఇద్దరు మృతి - ముగ్గురికి గాయాలు





ప్రమాదంలో మృతి చెందిన మహిళ ఆటో బోల్తాపడిన దృశ్యం

**పెద్దపప్పూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

మండలంలోని గార్లదిన్నె – పసలూరు గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీ కొనడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. యాడికి మండలం రాయలచెరువు గ్రామానికి చెందిన ఆటోలో ప్యాపిలికి చెందిన కమ్మరి నారాయణమ్మ (72), జక్కలచెరువు గ్రామానికి చెందిన వాయుల నారాయణమ్మ (52)తో పాటు మరో ముగ్గురు కలిసి అశ్వత్థానికి వస్తున్న సమయంలో పెద్దపప్పూరుకు చెందిన ఆటో పసలూరికి వెళుతూ ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో కమ్మరి నారాయణమ్మ అక్కడికక్కడే మృతి చెందగా వాయుల నారాయణమ్మను చికిత్స నిమిత్తం తాడిపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మరో ముగ్గురికి తీవ్రగాయాలైనట్లు పోలీసులు తెలిపారు.

## శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న బాణా నాగేశ్వర్‌రెడ్డి



బాణా నాగేశ్వర్‌రెడ్డి దంపతులను ఆశీర్వదిస్తున్న అర్చకులు

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

దక్షిణకాశీగా పిలువబడుతున్న పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని శనివారం పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయకమిటీచైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వారు ఆలయానికి చేరుకుని స్వామివారికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారు, శ్రీసీతారాములను దర్శించుకున్నారు. వారికి ఆలయ కమిటీచైర్మన్ పోలిశెట్టి ఆంజనేయులు స్వామివారి చిత్రపటం అందచేసి అర్చకులతో ఆశీర్వచనం చేయించి కాశీ రుద్రాక్షమాల, తీర్థప్రసాదాలను అందచేశారు.

# ఎమ్మెల్యే నాగేంద్రచే చేళ్లగుర్కికి పాదయాత్ర

### - ఘనంగా స్వాగతం పలికిన గ్రామాల ప్రజలు



రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర చేళ్లగుర్కికి పాదయాత్రగా వెళ్తున్నప్పటి దృశ్యం

**బళ్లారి, ఫిబ్రవరి18, ప్రభాతవార్త**

బళ్లారి రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర తాలూకాలోని బేవినహళ్లి నుంచి చేళ్లగుర్కి వరకు శనివారంనాడు పాదయాత్ర చేపట్టారు. శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని బళ్లారి రూరల్ క్షేత్రంలో శాంతిభద్రతలు విఘాతం కలగకుండా ప్రజలు సామరస్యంతో, సుఖశాంతులతో ఉండాలని, రైతుల జీవనంలో సంవృద్ధి, సంపదలు కలగాలని పరమశివుడిని ప్రార్థిస్తూ ఈ పాదయాత్ర చేపట్టినట్లు నాగేంద్ర మీడియా ప్రతినిధులకు తెలిపారు. శనివారం ఉదయం 8 గంటల నుంచి బేవినహళ్లి గ్రామం నుంచి పాదయాత్రను ప్రారంభించారు. తాలూకాలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ చేళ్లగుర్కి ఎర్రితాత దేవస్థానం వరకు పాదయాత్రను కొనసాగించారు. బేవినహళ్లి గ్రామంలోని శ్రీ శరణబసవేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంలో సుమారు 21 మంది కళశాలు మోసుకున్న మహిళలు ఎమ్మెల్యే నాగేంద్రకు వీరతిలకం పెట్టి పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. 30 కి.మీ. మేరకు ఎమ్మెల్యే పాదయాత్ర చేపట్టారు. బళ్లారి–అనంతపురం రహదారిలో కొనసాగిన ఈ పాదయాత్ర బేవినహళ్లి, అమరాపుర, పరమదేవనహళ్లి, హగరి, జోళదరాశి, చేళ్లగుర్కి వరకు సాగింది. ఈ పాదయాత్ర పొడుగునా ఆయా గ్రామాల ప్రజలు రోడ్డు మీదకు చేరుకుని ఎమ్మెల్యే నాగేంద్రకు శుభాకాంక్షలు తెలిపి, పాదయాత్రలో పాల్గొని తమ మద్దతు తెలపడం జరిగింది. ఇదే సందర్భంలో పలువురు మహిళలు, పిల్లలు ఎమ్మెల్యే నాగేంద్రతో కరచాలనం చేసి శివరాత్రి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఆయా గ్రామాల్లో గ్రామదేవతల దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు చేసి దర్శనం పొంది పాదయాత్రను ఎమ్మెల్యే కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ వందలాది మంది కార్యకర్తలు, వివిధ విభాగాలకు చెందిన కాంగ్రెస్ పదాధికారులు, తాలూకా కాంగ్రెస్ ప్రముఖులు పాదయాత్రలో పాల్గొని ఎమ్మెల్యేతో కలిసి అడుగులు వేశారు. ఈ పాదయాత్రలో హిందూ, ముస్లీం, క్రైస్తవ సమాజానికి చెందిన మత గురువులు కూడా పాల్గొనడం విశేషం. బళ్లారి రూరల్ క్షేత్రంతో పాటు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో ఈ పాదయాత్రను చేపట్టినట్లు, ఈ పాదయాత్రలో ఎటువంటి రాజకీయ ఉద్దేశ్యంలేదని తనను కలిసిన మీడియా మిత్రులకు చెప్పారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నగరంలో ఆరవ రోడ్డు శివాల యంలో ఆలయ ధర్మకర్త తెలుగు మహిళా నగర అధ్యక్షురాలు విజయశ్రీ రెడ్డి దంపతుల ఆధ్వర్యం లో ఘనంగా శివపార్వ తుల కళ్యాణో త్సవం నిర్వహించారు. మహ శివరాత్రి సందర్భంగా నగరంలో ఆరవ రోడ్డు శివాలయంలో శనివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కళ్యాణం ఆలయ ధర్మకర్త మాజీ కార్పోరేటర్ నగర మహిళా అధ్యక్షురాలు విజశ్రీరెడ్డి, శ్రీనివాసరెడ్డి దంతపుల ఆధ్వర ంలో ఘనంగా నిర్వహజంచారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కళ్యాణం అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. దేవ దేవుణి పూజలు చేసి కళ్యాణం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపిటిఎఫ్ జాయింట్ సబ్ కమిటీ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహిస్తూ ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు ప్రసంగిస్తూ విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యలైన సక్రమ జీతాలు చెల్లింపు, సిపిఎస్ రద్దు, గ్రామీణ విద్యా రంగాన్ని విచ్చిన్నం చేస్తున్న పాఠశాలలు విలీనం డీఏల బకాయిలు వెంటనే చెల్లించి దీర్ఘకాలిక సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు రఘురామిరెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్, అసోషియేట్ కార్యదర్శి బి.హనుమప్ప, సబ్ కమిటీ సభ్యులు డేనియల్, బొమ్మయ్య, భాస్కర్, సుభద్ర, గాయత్రతి, సతీష్, రనాష్ట్ర కౌన్సిలర్లు అంజలీదేవి, సుజాత, చెన్నకేశవులు, సర్దార్‌వలి, రమణ, బాల రామ్మోహన్, నాగభూషణ, సీనియర్ నాయకులు సుంకన్న, సంగప్ప, ముఖ్య కార్యకర్తలు వన్నప్ప, మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పర్యటనలను అడ్డుకుంటే కబడ్దార్

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను అడ్డుకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, రాష్ట్ర కార్యదర్శి దేవళ్ల మురళీ,నగర అధ్యక్షులు మారుతికుమార్‌గౌడ్, అధికార ప్రతినిధి సరిపూటి రమణ, ఉపాధ్య క్షుడు డిష్ నాగరాజు, నగర కార్దయర్శి ముక్తియార్ హెచ్చరించారు. శనివారం అర్బన్ టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నారా చంద్రబాబునాయుడు పర్యటనలకు వస్తున్న జన వాహిని చూసి, వైసీపీ వెన్నులో దడపుడుతోందని, అందుకే పర్యటనలు అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. జడ్‌ప్లస్‌కేటగిరి ఉన్న ఒక మాజీ ముఖ్యమంత్రిని, రోడ్డుకు అడ్డంగా పోలీసులు కూర్చోవడం, కరెంటు కట్ చేయడం ఇవన్నీ సైకో లక్షణాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని, గుర్తు పెట్టుకోవాలని పేర్కొన్నారు. సైకో పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని పేర్కొన్నారు. సభకు అనుమతులు మంజూరు చేసి, తిరిగి రద్దు చేయడం ఏంటని దుయ్యబట్టారు. పోలీసులు నిష్పక్షపాతంగా తమ విధులు నిర్వహించాలన్నారు. ప్రతిపక్షాల పర్యటనలను, సభలను అడ్డుకోవడమే లక్ష్యంగా పోలీసులను సైకో ప్రభుత్వం వినియోగిస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజలు కూడా అంతా గమనిస్తున్నారని, ఓటుతో బుద్ది చెప్పాలని ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం, చాకలిమోహన్ (ఫైల్‌ఫోటో)

శింగనమల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలో చాకలి మోహన్(26)వెల్డర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని నాయినపల్లి గ్రామంలో ఒక గృహానికి వెల్డింగ్ పని చేయడానికి వె ళ్లి విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. వెంటనే విషయం తెలుసుకున్న గ్రామస్తులు హుటాహుటిన శింగనమల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మోహన్ పరిస్థితి విషమంగా ఉండటంతో అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా దారి మధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు మోహన్‌కి భార్య వెంకటలక్ష్మి, కుమారుడు, కూతురు ఉన్నారు. మోహన్ మృతి చెందిన విష యం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ చేతివృత్తి దారుల సమైక్య రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు సి.లింగమయ్య ఆసుపత్రికి వెళ్లి మోహన్ మృతదేహానికి నివాలులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి వెంటనే ప్రభుత్వం స్పందించి మోహన్‌కుటుంబానికి 20 లక్షలు ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు. అలాగే వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, గృహాన్ని మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కైన మోహన్ మృతి చెందడంతో ఆ కుటుంబం రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. ఆయన వెంట రజక వృత్తి దారుల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు సి.నాగప్ప, మధు పాల్గొన్నారు.

## సమస్యలు లేని విద్యా రంగంగా రూపొందించాలి

- ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

అంతర్జాలంలో జరిగిన ఉపాధ్యాయ సంఘాల సమన్వయవేదిక సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే విద్యా సంవత్సరం సమస్యలు లేని విద్యా రంగంగా తీర్చి దిద్దాలని ప్రభుత్వాన్ని కోరారు. అకడమిక్‌ప్రారంభం ముందే పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాల పంపిణీ జరగాలన్నారు. బదిలీ కోడ్ ఉపాధ్యాయులకు రూపొందించి వేసవిలో బదిలీలు, పదోన్నతులు జరపాలని కోరారు. అకడమిక్ మధ్యలోఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించడం ద్వారా విద్యా తరగతులు నష్టపోతుందని వివరిస్తూ వేసవిలోనే ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఫోర్టో చైర్మన్ కరణం హరికృష్ణ, ఎస్ఎల్‌టిఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అంకాల కొండయ్య, గాండ్లపర్తి శివానందరెడ్డి, ఆర్జెయుపి ముత్తోజి వీరబ్రహ్మం, ఏపి సిపిఎస్ ఈఏ రామాంజినేయులు, ఏపిటిఎఫ్ అశోక్‌కుమార్, ఆపస్ ఎర్రిస్వామి, డిడబ్ల్యూటి పెద్దన్న, ఏపిఎం టిఎఫ్ సిద్దగిరి శ్రీనివాసులు, ఎస్‌టిఏ ప్రేమనాథరెడ్డి, ఎమ్మెస్ పిటిఏ కోమటి శివశంకర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ యుఎస్ శివార్జున, నాయకులు హరినాథ్, కోట ఓబుల్‌రెడ్డి, మధుమతి, జనార్ధన రెడ్డి, శ్రీనివాసులు, రమణ రవికుమార్, నాగన్న, సుబ్రహ్మణ్యం, భాస్కర్ బాలకృష్ణ, నాగరాజు, ఉమా మహేష్, ధర్మరాజు, ఖలందర్ పాల్గొన్నారు.

## ఉద్యోగాల నియామకం పూర్తి పారదర్శకం

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఎస్సై/కానిస్టేబుల్ ఉద్యోగ నియామక ప్రక్రియలు యావత్తు పారదర్శకంగా జరుగుతుంది. దళారులు, మధ్యవర్తుల మాటలు నమ్మవద్దని జల్లాపోలీసు కార్యాలయం నుంచి ఒకప్రకటన ద్వారా అధికారులు తెలియజేశారు. ప్రిలిమినరీ పరీక్షలు, ఈవెంట్స్, తుది పరీక్షలు అన్ని కూడా పద్బందీగా జరుగుతాయి, అక్రమాలకు తావుండదు, ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికే వారి మాటలకు మోసపోవద్దు, ఉద్యోగాలిస్తామంటూ ఎవరైనా మాయమాటలతో ఆశ్రయిస్తే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వండి, నిరుద్యోగులను మాయమాటలతో మోసం చేయాలని ప్రయత్నిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రకటనలో తెలియజేశారు.

## యువతకు ఉచిత ఎస్సై మోడల్ పరీక్ష



యువతకు ఉచిత ఎస్సై మోడల్‌పరీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త బ్యూరో

నిరుద్యోగ యువతకు ఉచిత పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్ నమూనా పరీక్ష బృహత్తరమైన అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలనిసిపిఐ అనుబంధం ఎఐవైఎఫ్ నగర కార్యదర్శి మోహన్ కృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారంజిల్లా కేంద్రంలోని 2వ రోడ్డు స్టడీ పార్కులో యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్ మోడల్ పరీక్ష నిర్వచించారు. ఈ సందర్భంగా మోహన్‌కృష్ణ మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబిన అనంతపురం జిల్లాలో వేలాది మంది నిరుద్యోగులు ఆర్థిక ఇబ్బందులతో పోటీ పరీక్షల కోసం కోచింగ్ సెంటర్లకు వెళ్లలేని శిక్షణ పొందలేని పరిస్థితి ఉందన్నారు. అనేక మంది పేద, మధ్యతరగతి నిరుద్యోగులు స్టడీ పార్కుల్లో చదువుకుంటూ ఏళ్ల తరబడి కానిస్టేబుల్, ఎస్సై ఇతర ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షల కోసం చదువుకుంటున్నారన్నారు. ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలోయువత భవిష్యత్ కోసం నిర్వహిస్తున్న ఉచిత మోడల్ పరీక్ష నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగపడిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నగర ఉపాధ్యక్షులు శ్రీకాంత్, షకీల్ పాల్గొన్నారు.

## అసభ్యకర పోస్టింగులపై చర్యలు తీసుకోండి

- పోలీసులకు ఫిర్యాదు చేసిన వైసిపి సోషల్ మీడియా ప్రతినిధులు

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులు, మహిళా మంత్రిపై అసభ్యకర, అభ్యంతరకర పోస్టులను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్‌మీడియా ప్రతినిధులు శనివారం అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఈ మేరకు ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ.. అసభ్యకర మెసేజ్‌లను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసినా ఐడి నెంబర్ వివరాలను పోలీసులకు అందజేశామన్నారు. ముఖ్యమంత్రి కుటుంబ గౌరవానికి భంగం కలిగేలా పోస్టులు పెడుతున్న వారిపై కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్రనాథ్‌రెడ్డి, సత్యసాయిజిల్లా కన్వీనర్‌షాషావలి, సోషల్ మీడియా ప్రతినిధులు నవీన్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, భీమ్‌శెట్టి శ్రీనివాస్, భార్గవ, చంద్రశేఖర్, ఇర్ఫాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## వైవి రావ్ అకాల మరణం తీరనిలోటు

- ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఎపిఎస్ ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిరావ్ గత రాత్రి 11 గంటల సమయంలో విజయవాడలోని ఆయన స్వగృహంలో మరణించారు. ఈ నేపథ్యంలో ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఎఐటియుసి నాయకులు నివాళులు అర్పించారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ ప్రధాన కార్యాలయంలో ఎఐటియుసి నాయకులు కామ్రేడ్ వైవి రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ.. ఆర్టిసి ఎంప్లాయిస్‌యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎఐటియుసి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు వైవి రావ్ హఠాన్మరణం ఉద్యోగులు, కార్మికుల ఉద్యమానికి తీరనిలోటన్నారు. ఉద్యోగుల పిఆర్‌సి కోసం జరిగిన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య, ఎఐటియుసిజిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, కార్యనిర్వహక అధ్యక్షులు కృష్ణుడు, ఉపాధ్యక్షుడు రాజు, ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ ప్రధాన కార్యదర్శి ఖాన్, నాయకులు కొండయ్య, నాగరాజు, రామకృష్ణరెడ్డి, శీనా, ఎఐటియుసి నగర నాయకులు హరికృష్ణ, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉరుసు ఉత్సవానికి విరాళం



ఆర్థిక సాయం అందజేస్తున్న దండు శ్రీనివాసులు

శింగనమల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వెలిసిన హజరత్ సయ్యద్ సాలార్ మసూద్ గాజీవలి ఉరుసు సందర్భంగా లైటింగ్ వేయడానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ.20వేలు విరాళం అందజేశారు. శనివారం మండల పరిధిలోని సలకం చెరువు గ్రామంలో మహ శివరాత్రి సందర్భంగా డ్రామా కార్యక్రమానికి 10వేల రూపాయలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శింగనమల మండల కేంద్రంలోని హిందూ ముస్లిం ప్రతి ఒక్కరూ ఎంతో పవిత్ర దైవంగా భావించే మసూధ్‌స్వామి ఉరుసు అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. కావున స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ కలగాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, శ్రీనివాసులు గౌడ్, ఎం.ఆదినారాయణ, బండి పరుశురామ్, బెస్తనారాయణస్వామి, కాయల సురేష్, మహ్మద్‌గౌస్, రంగాపురం శ్రీరాములు, శివరామకృష్ణ, తిప్పన్న, శింగనమల గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయణ, ముంతా వెంకటేష్, గడ్డం నారాయణ, రాజాబాబు, జడేజా, శంకర్‌నారాయణ, డ్రిప్ సుదర్శన్, ముని, కాయల బాలకష్ణ, మొండెం శివ, బాబావలి, సర్పయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నియమ నిబంధనలను పాటించాలి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

పట్టభద్రుల, ఉపాధ్యాయ, అనంతపురం లోకల్ అథారిటీస్ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల (ఎమ్మెల్సీ ఎన్నికల) నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులు తప్పక ఈ కింది సూచనలు పాటించాలని అనంతపురం డిఎస్పీ జి.ప్రసాదరెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. అనంతపురం, కడప, కర్నూలు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ పోటీ అభ్యర్థులు స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్‌లో నామినేషన్ దాఖలు చేస్తున్నారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థి, నలుగురు ప్రపోజర్లు కలిపి మొత్తం ఐదుగురికి, 3 వాహనాలకు మాత్రమే కలెక్టర్ కార్యాలయంలోకి అనుమతి, మిగతా వారికి, వాహనాలకు అనుమతి ఉండదన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, 30 పోలీస్‌యాక్టులు అమల్లో ఉండటం వల్ల ర్యాలీలు, సభలు, సమావేశాలు నిషేదం, నగరంలో ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా ర్యాలీలు నిషేదించడమైందని, ఇందుకు అభ్యర్థులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మారుమ్రోగిన శివ నామస్మరణ

- శ్రీ భోగేశ్వరుని దేవాలయంలో వైభవంగా శివరాత్రి వేడుకలు

పామిడి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



ఆలయంలో భక్తుల రద్దీ, ప్రత్యేక అలంకరణలో బోగేశ్వరుడు

శ్రీ భోగేశ్వరస్వామి దేవాల యం హర హర మహాదేవ శంభోశంకర అంటూ శివనామ స్మరణ మారుమ్రోగింది. శ్రీ భోగేశ్వరస్వామి దేవాల యంలో వేలాదిమంది భక్తా దుల మధ్య శనివారం మహా శివరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ఆలయంలోని అర్చకులు వేకువజామున వినాయక అభి షేకం, గోపూజ చేపట్టగా గురువయ్యలు నృత్యాలు చేశారు. అనంతరం అర్చకులు శ్రీ బోగేశ్వరస్వామిని వివిధ రూపాలుగా అలంకరణ చేశారు. వేలాదిమంది భక్తుల రద్దీతో దేవాలయం కిటకిటలాడగా వారు చేసిన శివ నామస్మరణ మారుమ్రోగింది. శివలింగానికి అభిషేకార్చనలు చేపట్టిన అర్చకులు, భక్తులంతా కలిసి ప్రత్యేక వెండి రథాన్ని రకరకాల పూలతో అలంకరించి విధ్యుత్ దీపాల వెలుగులో రాత్రి శ్రీ భోగేశ్వరస్వామి శ్రీ ప్రసన్న పార్వతీదేవి ఉత్సవ విగ్రహాలను పురవీధులగుండా ఊరేగించారు. దేవాలయంలో వివిధ రూపాల్లో దర్శనమిచ్చిన శ్రీ భోగేశ్వరస్వామికి భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## చంద్రబాబును అడ్డుకోవటం దుర్మార్గం



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేస్తున్న టిడిపి శ్రేణులు

పామిడి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు, లోకేష్ పర్యటనలకు వస్తున్న ప్రజాధరణను చూసి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి వనుకు పుడుతోందని అందువల్లనే ఎక్కడికక్కడ వారిని అడ్డుకుంటోందని తెలుగుదేశం పార్టీ నేతలు ధ్వజమెత్తారు. లోకేష్ యువగళం పాదయాత్రకు ఎక్కడికక్కడ అడ్డంకులు సృష్టిస్తూ అనపర్తిలో చంద్రబాబునాయుడు పర్యటనను అడ్డుకోవటం ధుర్మార్గమని వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న నియంతృత్వ విధానాలను నిరశిస్తూ శనివారం టిడిపి శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకూ ర్యాలీని నిర్వహించి ప్రజాస్వామ్యవ్యవస్థను కాపాడాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. చంద్రబాబునాయుడు అనపర్తి పర్యటనలో పోలీసులు వ్యవ హరించిన తీరు ప్రజాస్వామ్యవ్యవస్థకు విఘాతంగా మారిందన్నారు. పాలకులు, పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలు చంద్రబాబు నాయుడు, లోకేష్‌లకు రక్షణగా నిలుస్తారని తెలిపారు. జీవించే హకులను కాలరాస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి రాబోవు ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణోత్సవం

- స్వాముల వారికి ప్రత్యేక పూజలు చేపట్టిన పామిడి వీరా



స్వాముల వారిని దర్శించుకుంటున్న పామిడి వీరాంజనేయులు

పామిడి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండల పరిదిలోని జి.కొట్టాల గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం శివపార్వతుల కళ్యాణోత్సవం వందలాదిమంది భక్తుల మధ్య కన్నుల పండువగా సాగింది. అర్చకులు శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రాలను వల్లిస్తూ శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాన్ని చేపట్టారు. కళ్యాణోత్సవానికి హాజరైన వైసీపీ జిల్లా నేత, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు స్వాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. అంతకుముందు గ్రామస్థులు పామిడి వీరాంజనేయులుకు ఘనస్వాగతం పలుకుతూ ఆయనను సన్మానించారు. కళ్యాణోత్సవానికి తరలివచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టి స్వాముల వారి కృపకు పాత్రులవుతూ తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు పసుల నాగరాజు, దాసరి కృష్ణ, వంకరాజుకాల్వ లక్ష్మినారాయణ, వీరాంజనేయులు, మోహన్, నల్లప్ప, సోమశేఖర్, రవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకోనమల్లేశ్వరునికి పూజలు

ముదిగుబ్బ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండల కేంద్రం సమీపంలోని ఎనమలకొండ లోయలో వెలసిన శ్రీకోనమల్లేశ్వరస్వామికి మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల వారు తండోపతండాలుగా వచ్చి స్వామివారిని పూలతో అలంకరించి భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా 45 సంవత్సరాల క్రితం ఒక మేకల కాపరి ఈ ప్రాంతంలో మేకలు మేపుతుండగా ఆ వ్యక్తి వున్నట్లుండి కిందపోవడం ఎవరి సాయం లేకుండా చిన్నపాటి కట్టెలతో కొండల మధ్యలో చెలిమిని తవ్వడం నీరు వున్నట్లుండి ఉబికి రావడం అందరిని ఆశ్చర్యపరిచింది. ఈ మేకల కాపరికి దైవం తోడైనట్లు అందరూ గ్రహించి అప్పటి నుండి ఆ కాపరికి దేవుడు తన రూపంలో ప్రత్యక్షమవుతూ అందరికి నమ్మకం కలిగించినట్లు ఇక్కడికి వచ్చిన భక్తులు చెబుతుంటారు. అయితే కాల క్రమేనా కొన్ని సంవత్సరాల పాటు స్వామిని దర్శించుకునేందుకు క్రమేనా భక్తులు తగ్గిపోవడంతో ఆ మేకల కాపరి ఇక్కడికి రావడం వదిలివేశాడు. అయితే మూడు సంవత్సరాల నుండి మురుగేష్ అనే వ్యక్తికి దైవం తోడుకావడంతో తిరిగి ఈ కొండల మధ్యలో స్వామివారి గుడి కట్టించి ఇక్కడికి వచ్చిన భక్తుల సౌకర్యార్థం అప్పుడు వున్న చెలిమిని మరికొంత పెద్దగా చేయడం ఎప్పుడూ ఈ కొండల మధ్యలో ఆ చెలిమి నుండి నీరు ప్రవహిస్తుండడం జరుగుతోందన్నారు. ప్రతిఏటా మహాశివరాత్రి సందర్భంగా ఇక్కడికి వచ్చే భక్తులు జాగారం చేసేవిధంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని గ్రామసర్పంచు మునీబాయితో పాటు గ్రామపెద్దలు శీనానాయక్, వెంకటేష్‌నాయక్, అంజినాయక్ పేర్కొన్నారు.

## వైభవంగా శ్రీచక్రభీమలింగేశ్వరస్వామి కళ్యాణం



శ్రీచక్రభీమలింగేశ్వరస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దపప్పూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన పవిత్రపుణ్యక్షేత్రం అశ్వత్థంలో వెలసిన శ్రీఅశ్వత్థనారాయణస్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం శ్రీచక్రభీమలింగేశ్వరుడు, పార్వతిదేవికి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా అలంకరించిన మండపంపై శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. స్వామివారి కళ్యాణం తిలకించడానికి పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి కళ్యాణంలో ఆలయ కమిటీచైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఇఒ సుబ్రమణ్యం, కమిటీ సభ్యులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ధోన రామేశ్వర స్వామిని దర్శించుకున్న బండారు శ్రావణిశ్రీ



పూజా కార్యక్రమంలో బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో వెలిసిన శ్రీ దోన రామేశ్వరస్వామిని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట టిడిపి నేతలు బండారు లీలావతి, పెరవలి చిదానందనాయుడు, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, నరేంద్రనాయుడు, గుర్రం లక్ష్మినారాయణ, చిన్న జలాలపురం సుధాకర్, ఆశోక్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల నాయకులపై కేసులు అమానుషం

- అనంతపురం టిడిపి బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య



పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నేతలు

శింగనమల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

విద్యార్థి సంఘాల నాయకులపై కేసులు పెట్టడం అమానుషమని, టిడిపి జిల్లా బిసి సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య పేర్కొన్నారు. శనివారం పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో తాయిలాలు ప్రకటిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని, అధికారులు అర్థరాత్రి సమావేశాలు నిర్వహించడం, ఉపాధ్యాయులను ప్రసన్నం చేసుకోవడానికి విందులు ఏర్పాటు చేయడం, ప్రశ్నించడానికి వెళ్లిన విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమంగాకేసులు పెట్టడాన్ని వారు ప్రశ్నించారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా విచారించి నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేందుకు చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయులు, మేధావులు, పట్టభద్రులు ఆలోచించి సమాజానికి మంచి చేసే వారిని ప్రోత్సహించాలన్నారు. ఈ పత్రికా సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గంజి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మినరసింహులు, నగరాధ్యక్షులు సిమెంట్ పోలన్న, కురువ సంఘం నాయకులు చెంద్రాయుడు, బిసి సెల్ జిల్లా కార్యదర్శి కోయగూర పెద్దన్న, తెలుగు యువత నాయకులు నరేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కషి చేస్తాం

- జనసేన జిల్లాప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్



పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న జనసేన నేతలు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

జనసేన పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని జనసేన జిల్లా ప్రధాన కార్దయర్శి పత్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం ఓడిసి మండలం కొండకమర్ల గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని పత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిచిలకం మధుసూధన్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. జనసైనికులు ప్రతి ఒక్కరూ క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలని, భవిష్యత్తులో అది రక్షణ కవచంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పలువురికి చిలకం మధుసూదన్‌రెడ్డి, పత్తి చంద్రశేఖర్‌లు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మండల ముఖ్య నాయకులు కొండబోయిన సతీష్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్దయర్శి రాపాధనుంజయ, బుక్కపట్నం మండల అధ్యక్షులు జయరాం, ఓడిసి మండల అధ్యక్షులు ఈశ్వర్, పుట్టపర్తి మండల అధ్యక్షులు పెద్దన్న, నల్లమడ మండల అ ధ్యక్షులు మహేష్, జిల్లా కార్యదర్శి అవుకు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిరసన వ్యక్తంచేసిన తెదేపా నాయకులు

ఆత్మకూరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



నల్ల బ్యాడ్జీలతో టిడిపి నేతల నిరసన

చంద్రబాబు నాయుడు అనపర్తి సభకు పోలీసులు అనుమతి ఇచ్చి మళ్లీ రద్దు చేసి చంద్ర బాబు అనపర్తి పర్య టనను అడ్డుకున్నం దుకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నరశిస్తూ ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూరు పంచాయితీ కార్యాలయంలో గల అంబేద్కర్ విగ్రహం ముందు కన్వీనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ రాష్ట్ర ప్రభుత్వంనకు కనువిప్పు కలగాలని డాక్టర్ బి.ఆర్అంబేద్కర్‌కి పలు డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా అనపర్తిలో చంద్రబాబు పర్యటనను అడుగడున పోలీసులు అడ్డుకోవడం, కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేయడాన్ని నిరసిస్తూ మాజీ మంత్రి పరిటాల సునీత అదేశాల మేరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తంచేశామన్నారు. ప్రజలందూరు బటన్‌రెడ్డి ముఖ్య మంత్రికి అతి త్వరలో బుద్ది చెప్తాన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు,మాజీ ఎంపిపి పిల్లల ప్రతాప్, రంగంపేట బాలుఉజ్జినప్ప, నాయిబ్రహ్మణ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు ఆనంద్,రైతు సంఘం అధ్యక్షులు దుబ్బ రవీంద్రరెడ్డి,బాలనాయక్,యాలేరు గ్రామ కమిటీ అధ్యక్షులు రవితేజరెడ్డి, మెకానిక్ మహేష్,గ్రామ కమిటీ అధ్యక్షులు బొమ్మయ్య,అక్కులన్న, రాందాను, లక్ష్మిదేవమ్మ, చెన్నమ్మ, కార్తీక్‌కుమార్,గ్యాస్ శీనా,అంకె ఆనంద్, సూర్యనారాయణ, వడ్డేసర్దానప్ప,హరిజన మల్లన్న, నారా యణ, పోతన్న, హనుమంతు,నాగరాజు, ఆదెప్ప,కొండారెడ్డి,బేల్దారి హనుమంతు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ముస్తాబైన శైవ క్షేత్రాలు

ఆత్మకూరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మహాదేవుని పవిత్ర దినం మహాశివరాత్రికి ఆత్మకూరు మండలంలోని శివాలయాలు ము స్తాబయ్యాయి.శనివారం మహాశివరాత్రి ఉత్సవాలు జ రుగనున్న నేపథ్యంలో రెండురోజుల ముందు నుంచే ఆ లయాలును ముస్తాబు చేశారు.మండలంలోని పంపనూరులో ఉన్న మంజునాథ్ స్వామి,పి.యాలేరు లోగల శరభేశ్వర స్వామి, శివాలయంలో శివరాత్రి ఉ త్సవాలుకు ప్రత్యేక ఏర్పాట్లుచేశారు.పంపనూరులో జ రిగే శివ జాగారణకు భారీ సంఖ్యలో భక్తులు వస్తున్న దృష్టా ఈసారి భక్తులకు దర్శనానికి ఇబ్బందులు కలుగ కుండా ఆలయ ఈఓ,ఆలయం చైర్మెన్ తగ్గిన ఏర్పాట్లు చేశారు. ఆ లయాలను విద్యుత్ దీపాలతో అల ంకరించారు .స్థానిక ఎస్ఐ రంగడు యాదవ్ శివాలయాల వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసుల బందోబస్త్ ఏర్పాటు చేశారు.

**CHANGE OF NAME**

I, **MARIYAPPA UMASANKAR,** S/o. MARIYAPPA BASAVA RAJU, D.No. 3-185, 3rd Road, Anantapur Town, Anantapur Dist. A.P. State - 515001, have changed my name to **MARIAPPA UMA SHANKAR** for all future purposes.

04ATP13_04ATP13.qxd 18-02-2023 PM 10:42 Page 1



# సచివాలయ కన్వీనర్లకు శిక్షణ కార్యక్రమం

## - హాజరై దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే శంకర్‌నారాయణ



ఎమ్మెల్యేకు పూలతో స్వాగతం పలుకున్న దృశ్యం

**రొద్దం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

రొద్దం మండల పరిధిలోని నారనాగేపల్లి, ఆర్ కొత్తపల్లి గ్రామా సచివాలయ కనీ ్వనర్లకు. గృహాసారథులు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమె ్మల్యే శంకర్‌నారాయణ హాజరై కాగా పూల జల్లులు కురిపిస్తూ కార్యకర్తలు, నాయకులు,ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నారాయణ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు నిర్వహించాల్సిన బాధ్యతలు విధుల పట్ల అంకితభావంతో పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్లు, ఎంపిపి,ఎంపిటిసిలు, మండల కన్వీనర్, సర ్పంచులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, ప్రజ్రాతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

# మహాశివరాత్రి వేడుకల్లో ఆలూరు దంపతులు





స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే దంపతులు

**శింగనమల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

మహాశివరాత్రి సందర్భంగా మండలకేంద్రంలో చిన్న కాలువ వీధి శివాలయంలో ఆలూరు దంపతులు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి ఆ పరమ శివునికి ప్రత్యేక పూజలు నిర్వహింప జేశారు. అనంతరం వెస్ట్ నర్సాపురం పంచాయితీ చిన్న జలాలపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీ శ్రీధోనరామేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు శింగనమల గ్రామ సర్పంచు నాగ మునెమ్మ, వైసీపీ మండల కన్వీనర్ పట్నం నగేష్, ఎన్‌వి.నారాయణ, గోపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాగవర్ధన్‌రెడ్డి, ఎల్.నాగరాజు, అలీ, భాష జగన్‌రెడ్డి, ఆదిరెడ్డి, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

## - పెరుమాళ్ల కృష్ణారెడ్డి





భజన నిర్వహిస్తున్న దృశ్యాలు

**అనంతపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త బ్యూరో**

ప్రజల కష్టాలు పోయి సుఖ సంతోషాలతో ఉండాలని పెరుమాళ్ల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. పిజెఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి తండ్రి పెరుమాళ్ల కృష్ణారెడ్డి శివరాత్రి సందర్భంగా అనంతపురం వారి స్వగృహంలో భజన బృందాలతో శివనామ గానంతో శివరాత్రి పండుగను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పెరుమాళ్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని రైతులు సంతోషంగా ఉండాలని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని రైతులు సంతోషంగా ఉండాలని అరాచక పాలనపోయి అభివృద్ధి పాలన రావాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని జీవానందరెడ్డి ఏడు అడుగుల శివలింగంకి 108 లింగాలు కలిగిన లింగంతో ఫిబ్రవరి 3న అనంతపురంలో బయల్దేరి ఫిబ్రవరి 16వ తేదిన 300 కిలోమీటర్లు 14 రోజులు పూర్తి చేసుకుని శ్రీశైలంకు చేరుకున్నారన్నారు. వచ్చిన భక్తుల కోసం శ్రీశైలంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఏడు అడుగుల శివలింగాన్ని శ్రీశైలం పుర వీధులలో పాలాభిషేకం చేసుకుంటూ ఉత్సవాలలో పాల్గొంటారన్నారు. అందులో భాగంగా అనంతపురంలో పలు గ్రామాల నుంచి భజన బృందాలతో ఘనంగా శివరాత్రి జరుపుకుంటున్నామన్నారు. శివపార్వతుల కృపా కటాక్షాలతో ప్రజలందరూ సంతోషంగాఉండాలని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుతున్నానన్నారు.

# చీకటి జీవోలతో ప్రతిపక్షాల గొంతు నొక్కడం చేతకానితనం

## - టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తున్న టిడిపి నేతలు

**కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**

నిన్నటి రోజు అన పర్తిలో చంద్రబా బు నాయుడు పర్యటనకు పోలీ సులు అనుమతు లు ఇచ్చి ప్రజా ప్రవాహం వెల్లువె త్తడం చూసి పోలీసులు అనుమతులు వెనక్కు తీసుకోవడం చీకటి జీవోలతో ప్రతిపక్షాల గొంతు నొక్కడం ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనమని పోలీసుల చర్యను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంత రాయ చౌదరి ఖండించారు. శనివారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడైనా పార్టీల నాయకులు ప్రజలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతారు కానీ ఈ చేతకాని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అందుకు విరుద్ధంగా పోలీసులను రోడ్డుకు అడ్డంగా కూర్చుని ప్రతిపక్ష నాయకుడి పర్యటనను అడ్డుకోవడం సిగ్గు చేటని దుయ్యబట్టారు. అనంతరం యువ నాయకుడు ఉన్నం మారుతి చౌదరి మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఎలాంటి నిరసన కార్యక్రమాలు చేయకుండా చీకటి జీవోలు ఇచ్చి ప్రతిపక్షాల గొంతు నొక్కడం హేయమైన చర్య అని, ఇప్పటికైనా ఈ చేతకాని ముఖ్యమంత్రికి, పోలీసులకు మంచి బుద్ది ప్రసాదించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చౌళం మల్లికార్జున, మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆర్జి శివశంకర్, పట్టణ పార్టీ అధ్యక్షులు శర్మాస్, మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసరెడ్డి, మాజీ అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందురాజులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు విరుపాక్షిరెడ్డి, మాజీ కౌన్సిలర్ తిమ్మరాజు, మాజీ ఎంపిటిసిలు, రాజేష్, లింగన్న, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి తలారి సత్తి, మల్లిపల్లి నారాయణ, షామీర్, ఉటంకి రామాంజినేయులు, గరికపాటి కిషోర్, పాలబండ్ల, రామన్న, బుజ్జి, మాగం ఈరన్న, మునీర్, బసవరాజు, కునే సాయినాథ్, ధనుంజయనాయక్, దాసరి గోపి, భీమలింగ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రంగనాథస్వామికి ప్రత్యేకపూజలు

**తాడిపత్రి రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమాసం చివరి శనివారం



పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చనలు అభిషేకాలు, అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార ్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం పాల్గొన్నారు.

# ఖాద్రీషుని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి - ఎమ్మెల్యే



బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

**కదిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలను ప్రజా ప్రతినిధులు, అధికారులు, భక్తాదులు విజయవంతం చేసేలా తమవంతు సహాయ సహకారాలు అందించాలని కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా శనివారం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను, కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కదిరి ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. మార్చి 2వ తేది నుంచి 16వ తేది వరకు నిర్వహించే శ్రీవారి ఉత్సవాలను నిర్విఘ్నంగా పూర్తి చేసే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇప్పటికే అధికారులు సమన్వయంతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ప్రారంభించడం జరిగిందని, ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ పట్టెం గురుప్రసాద్, పాలక మండలి చైర్మన్ జరిపిటి గోపాల కృష్ణ, ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, పార్థసారధి ఆచార్యులు, అంచనా ఆచార్యులు, వైసీపీ నాయకులు ప్రసాద్, చిన్నూరు గంగాధర తదితరులు పాల్గొన్నారు.

# ఖాద్రీషునికి వెండి మకర తోరణం విరాళం

## - విరాళం ఇచ్చిన బెంగుళూరు వాస్తవ్యులు



స్వామివారికి వెండి మకర తోరణం విరాళంగా ఇస్తున్న దృశ్యం

**కదిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన ఖాద్రి లక్ష్మినరసింహస్వామికి 50 కెజిల వెండితో తయారు చేసిన మకర తోరణాన్ని విరాళంగా ఇచ్చారు. బెంగుళూరు వాస్తవ్యులైన లక్ష్మమ ్మ, వారి కుమారుడు మంజునాథ్, కోడలు మహేశ్వరి, కుటుంబ సభ్యులు ఈ వెండి తోరణాన్ని శ్రీవారికి సమర్పించారు. ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, పార్తసారధి ఆచార్యులు, ఈఓ పట్టెం గురుప్రసాద్, చైర్మన్ జరిపిటి గోపాల కృష్ణల సమక్షంలో ఈ కానుకను వారు సమర్పించారు. దాతలకు స్వామి, అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపించి, చిత్రపటం, శేష వస్త్రంతోపాటు తీర్థప్రసాదాలు అందించారు.

# మహ్మద్ రఫీకు ఆర్థిక సాయం

## - ఎమ్మెల్యే శంకర్‌నారాయణ



మహ్మద్ రఫీని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

**రొద్దం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

రొద్దం మండలం నార నాగేపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ రఫీ కియా అనుబంధ సంస్థలో విధులు నిర్వహిస్తూ ప్రమాదశాత్తు కాలు విరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, రొద్దం మండల ప్రజా ప్రతినిధులు నాయకులు వెళ్లి మహ్మద్ రఫీని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నారాయణ కాలు చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా రేషన్ డీలర్ రాగిట మహేశ్వర్‌రెడ్డి భార్య ఇటీవల గుండెకు శ్రస్త చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను ఎమ్మెల్యే శంకర్‌నారాయణ వెళ్లి పరామర్శించారు.

# హరనామస్మరణతో పోటెత్తిన శివాలయాలు





బుగ్గరామలింగేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం, దర్శనానికి వెళుతున్న భక్తులు

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పట్టణంలోని శివాలయాలు హరనామ స్మరణతో పోటెత్తాయి. ఇందులో భాగంగా పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజామునుండే పెద్దఎత్తున భక్తులు ఆల యానికి చేరుకుని స్వామివారిని, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని దర్శించు కున్నారు. పండుగ సందర్భంగా భక్తుల రద్దీతో ఆలయం పోటెత్తింది. ఓం నమః శివాయా అంటూ శివనామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఇందులో భాగంగా సా ్వమి వారికి, అమ్మవారికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర ్మ, శంకరయ్య శర్మ, గిరిశర్మలు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. శ్రీసీతారాములు, నవగ్రహాలకు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామిలు పూజలు నిర్వహించారు. రుద్రాభిషేకము, లింగోద్భవం కార్యక్రమాల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. రాత్రి స్వామి వారి గ్రామోత్సవంలో ఏర్పాటు చేసిన చెక్కభజన కార్య క్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీచైర్మన్ పోలిశెట్టి ఆంజనేయులు, కమిటీ సభ్యులు రాఘవేంద్రారెడ్డి, రమేష్, హరిప్రసాద్, భగీరథమ్మ, లక్ష్మీదేవి, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ ఆవరణలో అలంకరించిన శ్రీపార్వతీపరమేశ్వరుల విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని శ్రీపార్వతీపరమేశ్వరులను దర్శించుకున్నారు. డిఎస్‌పి విఎన్‌కె చైతన్య ఆధ్వర్యంలో పట్టణ సిఐ ఆనందరావు, ఎస్ఐ ధరణిబాబు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. రాత్రి అధికారనందివాహనంపై పార్వతీపరమేశ్వరులను మేళతాళాలు, బాణసంచా నడుమ ఊరేగింపు చేశారు.

# వెలుగులోకి వచ్చిన అరుదైన వీరగల్లు



పురాతన చరిత్ర కలిగిన విగ్రహాలు



పురాతన శిల్పాలను పరిశీలిస్తున్న దృశ్యం

**గోరంట్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

విజయనగర కాలం నాటి అత్యంత అరుదైన వీరగల్లు శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం వానవోలు గ్రామంలో వెలుగుచూసినట్లు ప్రముఖ చారిత్రక పరిశోధకుడు మైనాస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. వానవోలులో రంగనాథస్వామి గుడిని పరిశీలించాలన్న గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఆయన శనివారం గ్రామంలో పర్యటిస్తుండగా ఒక చెత్తకుప్ప పక్కన పడి వున్న రాతి స్తంభం ఆకర్షించింది. దానిపై చెత్తాచెదారం వుండడమే కాకుండా కట్టెలు కూడా వున్నాయి. గ్రామస్తుల సహకారంతో వాటిని తొలగించి బండను చూడగా అరుదైన అద్భుతమైన వీరగల్లు వెలుగులోకి వచ్చింది. వీరగల్లు క్రీస్తు శకం 1405 సంవత్సరం నాటిదిగా మైనాస్వామి గుర్తించారు. వీరగల్లు నాలుగు విభాగాలుగా వుంది రెండో భాగంలో ఒక శాసనం చివరి భాగంలో మరో శాసనం వుంది. వీరగల్లు దాదాపు 8 అడుగుల పొడవు, 4అడుగుల వెడల్పు రెండు అడుగుల మందంతో వుంది. మొదటి భాగంలో వీరుడు శివుని పక్కగా వుండగా శివుని మరోవైపు నంది వాహనం కూర్చొని వుంది. దిగువ భాగంలో వీరుడు వీరుని భార్య సతీ సహగమనం చేయడానికి ముందు వీడ్కోలు తీసుకుంటున్నట్లు శిల్పాన్ని మలిచారు. వారు ఒక వేదికపై కూర్చున్నారు. వారికి కుడివైపునున్న స్తంభం చాలా అరుదుగా వుంది. అందులో ఒక చేయి శాసనాన్ని చూపిస్తున్నది కింద భాగంలో వీరుడు నిలబడి వుండగా మరోవైపు గుర్రాన్ని నిలువరిస్తున్నాడు. శిల్పాల కింద శాసనంలో సతీసహగమనానికి సంబంధించినటువంటి వివరాలు వున్నాయి. స్వస్తిశ్రీ జయ అభ్యుదయ శకవర్ష 1327 పార్థివ సంవత్సరం అని శాసనం మొదలవుతుంది. శాసనం కన్నడ భాషలో వుంది. ఇంగ్లీష్ తేదీ ప్రకారం క్రీస్తుశకం 1405లో వీరుడు వీర మరణం పొందినందుకు గుర్తుగా ఈ వీరశిలను ఏర్పాటు చేశారు. విజయనగర సామ్రాజ్యాన్ని రెండవ హరిహరరాయలు పరిపాలిస్తున్న కాలంలో వినుకొండలో జరిగిన ఒక యుద్ధంలో రామచంద్రదేవా నాయకరు అనే ఒక వీరుడు వీరమరణం పొందాడు. రామచంద్ర దేవా భార్యగంగసాని భర్తతోపాటు సతీసహగమనం చేసినట్లు శాసనం చెబుతున్నది. గంగసాని పామిడికిచెందిన వ్యాపారిబయన్నశెట్టి కుమార్తె రామచంద్ర దేవా నాయకునిది బహుశా వానవోలు స్వస్థలం అయి వుంటుంది. అందువల్లనే అరుదైనవీరగల్లు ఆయన స్మారకార్థం వానవోలులో వెలసినట్లు చారిత్రక పరిశోధకుడు మైనాస్వామి పేర్కొన్నారు. ఇటువంటి అరుదైన వీరగల్లులను సమీప ప్రాంతంలోని పురావస్తు ప్రదర్శన శాలకు తరలించి పరిరక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వీరగల్లు విశేషాలు మైనాస్వామి ద్వారా తెలుసుకున్న వానవోలు గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# శంభోశంకర....

## - భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు

**పెనుకొండ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

శివరాత్రి పర్వదినాన్ని పుఏరస్కరించుకుని పెనుకొండ మండల పరిధిలోని శివాలయాలు భక్తులతో కిటకిటాలడాయి. శివాలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని శివాలయాల్లో ప్రత్యేక పూజ ఏర్పాట్లు చేశారు. కైలాస గిరి క్షేత్రంలో లింగరూప శివుని విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెనుకొండలో భోగసముద్రం యోగముద్ర ఈశ్వర, ఐముక్తేశ్వర, కాశీవిశ్వేశ్వర ఆలయాల్లో ప్రత్యేక అ లంకరణ చేసి తెల్లవారుజాము నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులతో కిటకిటలాడాయి. భోగసముద్రం యోగ ముద్ర ఈశ్వరుని వద్ద ప్రత్యేకంగా గంగా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ గంగహారతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. జాగరణ చేసేందుకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పర్యవేక్షించారు.



పెనుకొండ భోగసముద్రం చెరువు వద్ద వెలసిన శివుని విగ్రహం వద్ద భక్తజన సందోహం



గంగా హారతి ఇస్తున్న దృశ్యం

# శివనామస్మరణతో మారుమ్రోగిన ఆలయాలు

## - భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు- పూజా కార్యక్రమాల్లో వేలాదిగా పాల్గొన్న భక్తులు

## - ఉపవాస దీక్షలు, రాత్రంతా కొనసాగిన భజనలు- అర్థరాత్రి శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవాలు







శ్రీ గవిసిద్దేశ్వరస్వామి వారికి అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు, శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం, పెద్దముష్టూరులోని అతిపెద్దదైన శ్రీ సిద్దేశ్వరస్వామి లింగానికి పూజలు నిర్వహించిన దృశ్యం

**ఉరవకొండ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

శివనామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. స్వస్తిశ్రీ శుభకృత్‌నామ సంవత్సరం మాఘ బహుళ త్రయోదశి శనివారం మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. పట్టణంలోని శ్రీ మల్లేశ్వరస్వామి, శ్రీ భక్త మార్కొండేయస్వామి, గవిమఠంలోని శ్రీ గవి సిద్దేశ్వరస్వామి ఆలయాలు, మండల పరిధిలోని పెద్దముష్టూరులోని శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయం, బూదగవి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వరాలయం, పెన్నహోబిళంలోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయం, వజ్రకరూరు మండలం జరుట్ల రాంపురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి, తట్రకల్లులోని శ్రీ భద్రకాళీసమేత వీరభద్రస్వామి ఆలయాలు తెల్లవారుజాము మొదలు రాత్రంతా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు జరుగగా వేలాది మంది భక్తులు స్వామివార్లను దర్శించుకొని అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

అనేక మంది భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఆలయంలోనూ భక్తులకు వడపప్పు, పానకాలు పంచిపెట్టారు. పట్టణంలోని స్థానిక శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయంలో ఉదయం రుద్రాభిషేకం, సామూహిక అభిషేకాలు జరుగగా సాయంత్రం పల్లకీ సేవ, అర్థరాత్రి 12 గంటల తరువాత లింగోద్భవ పూజలు కొనసాగాయి. రాత్రి అమ్మ తొలిదైవం సాంస్కృతిక సామాజిక స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు చేసిన భరత నాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

అర్థరాత్రి పెద్ద ముష్టూరు శ్రీ సిద్దేశ్వరస్వామి, వజ్రకరూరు మండలం జరుట్ల రాంపురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవాలు అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరుగగా ఆదివారం (నేటి) సాయంత్రం 5 గంటలకు బ్రహ్మరథోత్సవాలు జరుగనున్నాయి. కాగా పట్టణంలోని కొండపై వెలసిన శ్రీ బడేసోమప్ప ఆలయానికి రంగురంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించగా ఉదయం మోదలు రాత్రి కూడా భక్తులు స్వామివారిని దర్శించుకొని పంచామృతాభిషేకాలు నిర్వహించడం విశేషంగా చెప్పాలి. స్థానిక శ్రీ ఉరగాద్రి చౌడేశ్వరి, శ్రీ దుర్గాభవాని, శ్రీ ఈశ్వరమ్మ, శ్రీ జగదీశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవార్లు విశేషాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.





శ్రీ రామలింగేశ్వరస్వామికు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, మల్లేశ్వరస్వామి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు